ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం | 09 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు



జిల్లా ఎస్పి మహేష్ గితే

2లో

# ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ శ్రీరాములు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఖరీఫ్ 2026 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను ఎలాంటి ఇబ్బందులకు తావులేకుం డా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖరీఫ్ 2026 ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లులకు మ్యాపింగ్, రవాణా, హమాలీలు, గోదాముల లభ్యత, తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, నాణ్యత ధ్రువీకరణ, బోనస్, చెల్లింపులు, ఏఐ సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం రవాణాకు ఏర్పాటు చేసే ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకర్ తప్పనిసరిగా ఉండాలని, వాహనాలను ఏర్పాటు చేసే కాంట్రాక్టర్లు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని, నిర్దేశిత సామర్థ్యానికి అనుగుణంగా మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని,ఈ సీజన్‌లో హమాలీల సమస్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ప్రతి రైస్ మిల్లుకు అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందుగానే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మాయిశ్చర్ మీటర్లు, ధాన్యం శుభ్రపరిచే ప్యాడీ క్లీనర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన ఉండాలని, తెలిపారు. ధాన్యం నాణ్యత తూకం, తేమ శాతం పరిశీలన, కొనుగోలు నమోదు, బోనస్, చెల్లింపులు తదితర అంశాలపై వారికి అవసరమైన శిక్షణను ముందుగానే అందించాలని,ప్రభుత్వం ఎంపిక చేసిన ఏడు రకాల సన్న రకాల ధాన్యానికి బోనస్ అందనున్నందున, అర్హత కలిగిన ధాన్యానికి నిబంధనల ప్రకారం బోనస్ అందేలా నాణ్యతను ఏఈఓలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు ధ్రువీకరించాలని,నాణ్యత ధ్రువీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రతిపాదించాలని సూచించారు. ప్రతిపాదించిన ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించి, కొనుగోలు కేంద్రాల వారీగా మిల్లులకు అవసరమైన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కేటాయింపులకు సంబంధించి మిల్లర్లు తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈసారి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో ఏఐ సాంకేతికతను వినియోగించనున్నామని, కొనుగోలు కేంద్రాల నుంచి అప్‌లోడ్ చేసే ఫొటోలు, వివరాలను సాంకేతికత ద్వారా పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. పాత ఫొటోలను అప్‌లోడ్ చేసి



ప్రస్తుత పరిస్థితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేసినా సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. కాబట్టి క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తాజా ఫొటోలు, వివరాలను మాత్రమే నమోదు చేయాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత ఆన్‌లైన్ వ్యవస్థలో ఎప్పటికప్పుడు, ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి పొరపాట్లు లేకుండా సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని సమస్యలు ఎదురైనందున, ఈ సీజన్‌లో అవి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో ఈ సీజన్ ధాన్యం నిల్వకు కనీసం 2 లక్షల మెట్రిక్ టన్నుల గోదాం స్థలాన్ని ముందుగానే గుర్తించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.అదే రోజు నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నందున జిల్లాలో ప్రతిపాదించిన అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 1 నుంచే పనిచేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలోజిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ , జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, రవాణా కాంట్రాక్టర్లు,సంబంధిత శాఖల అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు,పాల్గొన్నారు.

## పకడ్బందీగా 'సర్' విచారణ



కలెక్టర్ కోయ శ్రీహర్ష

**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో కొనసాగుతున్న 'సర్' కార్యక్రమం, భూముల రీసర్వే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంతోపాటు రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని గుడిపల్లి గ్రామంలో విస్తతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్, గ్రామ పంచాయతీ అవరణలో కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. 'సర్' నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని,

తరువాయి 2 లో...

## నోటీసులు జారీ అయిన ఓటర్లు

# హియరింగ్‌కు రావాలి : కలెక్టర్

**ప్రజాపక్షం /ముస్తాబాద్ :** ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) లో భాగంగా నోటీసులు జారీ అయిన ఓటర్లు హియరింగ్ కు 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోతో తప్పనిసరిగా రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )లో భాగంగా ముస్తాబాద్ మండలం చీకోడులో హియరింగ్ మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.మండలం మొత్తం 7,005 మంది నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద ఆయా ఓటర్లకు బూత్ లెవల్ అధికారి(బీ ఎల్ ఓ) ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో హియరింగ్ సమావేశాలు నిర్వహించాలని, బీ ఎల్ ఏ లు తమ పరిధిలో నోటీసులు అందుకున్న వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. అందరూ హాజరయ్యేలా చూడాలని తెలిపారు. తహసీల్దార్లు, బీఎల్ఓ సూపర్ వైజర్లు అన్ని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించాలని ఆదే



శించారు. బీ ఎల్ ఓ లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 12.09.2026 (శనివారం), 13.09.2026 (ఆదివారం) లలో ఓటరు నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు నమోదు అధికారుల (ఈఆర్ఓ/ఏఈఆర్ఓ) కార్యాలయాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలతో పాటు, ఫారం–6, ఫారం–7, ఫారం–8 ద్వారా తమ క్లెయిమ్‌లు కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు,ఆర్డీవో శ్రీధర్ బాబు, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం / గన్నేరువరం : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఛలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా గన్నేరువరం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట యినవారిలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్, గొల్లపెల్లి రవి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్, బోయిని కుమార్, సమ్మెట అనిల్ లు ఉన్నారు.

# చొప్పదండిలో కాంగ్రెస్ మహాధర్నా

ప్రజాపక్షం /చొప్పదండి : తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బిఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చొప్పదండిలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజనాపురం చందు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస, సర్పంచులు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో పాలకవర్గాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధానికి పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాపక్షం / గన్నేరువరం : గన్నేరువరం మండల కేంద్రంలో అక్రమ మాదక ద్రవ్యాల, నిషిద్ధ పదార్థాల రవాణా, విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు చేశారు. స్థానిక కిరాణా షాపులు, హోటల్‌లో ప్రత్యేక జాగిలాలతో ప్రధాన కూడళ్లు, బస్టాండ్ ప్రాంతం, ప్రధాన రహదారులపై వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా అనుమానస్పదంగా కనిపించిన వ్యక్తులను, వాహనాలను సమగ్రంగా పరిశీలించారు. మండలంలో ఏలాంటి అక్రమ వ్యాపారాలు, మత్తు పదార్థాల విక్రయాలు సాగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి.నరేందర్ రెడ్డి హెచ్చరించారు. అనుమానస్పద వ్యక్తులు, లేదా మత్తు పదార్థాలు తరలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతలు పూడుస్తున్న సర్పంచ్

ప్రజాపక్షం / గన్నేరువరం : గన్నేరువరం మండలంలోని పారువెల్ల గ్రామం నుంచి జవారిపేట రోడ్డు గుంతలు ఏర్పడి పారువెల్ల, ఖాసీంపేట రోడ్డు అధ్వాన్నంగా మారి వాహన దారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ యాల లక్ష్మీ రామ్ రెడ్డి వెంటనే స్పందించి టిప్పర్లతో మట్టి పోసి చదును చేశారు. గ్రామ ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా నీటి సమస్య పారిశుద్ధ్య సమస్య తదితర సమస్యలు ఏలాంటివైన పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.



# ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలి

మున్నూరు కాపు కార్పోరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి

ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పోరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో కరీంనగర్ కార్పోరేషన్ కాంగ్రెస అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, ఎస్సీ సెల్ చైర్మన్ లింగంపల్లి బాబులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్న ఒక దళిత నేతను పరుష పదజాలంతో దూషించడం బిఆర్ఎస్ పార్టీ అహంకారానికి, 500 ఏళ్ల నాటి కుల వివక్షకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం కోల్పోయిన రెండున్నరేళ్లకే బిఆర్ఎస్ నాయకులకు సహనం నశించిందని విమర్శించారు. కేసీఆర్ ఫామ్‌హౌజ్ స్కెచ్ ప్రకారమే అసెంబ్లీ వద్ద నల్ల దుస్తులతో డ్రామాలు ఆడారని మహిళా కానిస్టేబుల్స్ ఎదుట దుస్తులు విప్పి కించపరిచినందుకు గాను కేసీఆర్ తక్షణమే దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని తాతా మధు రాజీనామా చేసేవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ కుల వివక్ష రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కార్పోరేటర్ వరాల నరసింగం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ అలీ, నాయకులు జీడీ రమేశ్, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, బొమ్మరాతి సాయికృష్ణ, కూడలి శ్రీధర్ తదితరులు పాల్గొనారు.

# కేంద్ర కనీస వేతన సలహా బోర్డులో సిఐటియుకు ప్రాతినిధ్యం కల్పించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందర్ రెడ్డి

ప్రజాపక్షం / మానకొండూర్ : కేంద్ర కనీస వేతన సలహా బోర్డు పునర్వ్యవస్థీకరణలో ప్రధాన కేంద్ర కార్మిక సంఘం సిఐటియుకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల విధానాలకు నిదర్శనమని సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుందర్ రెడ్డి విమర్శించారు. కనీస వేతన సలహా మండలి బోర్డు నుంచి సిఐటీయును మినహాయించిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం మండలంలోని సదాశివపల్లిలోని రైస్ మిల్లుల క్లస్టర్ హమాలీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ముకుందర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు, జీవన ప్రమాణాలు, ఉపాధి పరిస్థితులకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశంపై నిర్ణయాలు తీసుకునే కనీస వేతన సలహా బోర్డులో సిఐటీయూ , ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ వంటి ప్రధానకేంద్ర కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం అప్రజాస్వామికమని, కక్షపూరిత చర్య అని అన్నారు. 2026 జూలై 21న కేంద్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించిన ఈ బోర్డు వాస్తవానికి కార్మికుల ప్రయోజనాలను కాపాడాల్సిన త్రైపాక్షిక వేదికగా ఉండాలన్నారు. ప్రధాన సంఘాలను పక్కన పెట్టి తనకు అనుకూలమైన వారితో బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా కార్మికుల వేతనాలను అణచివేయడానికి యజమానులకు అనుకూలమైన విధానాలను చట్టబద్ధం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల నిర్ణయంలో ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ లో ఏకాభిప్రాయంతో వచ్చిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ నాయకులు సీహెచ్ భద్రయ్య, మండల కన్వీనర్ గట్టు సతీష్, ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఎస్.రమేశ్ ఈ రమేష్, మహేందర్, అంజి, అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం

ప్రజాపక్షం / కొత్తపల్లి : కరీంనగర్ జ్యోతినగర్‌లోని ఎక్స్‌ప్లోరికా పాఠశాలలో ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని పారమిత విద్యా సంస్థల అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పఠన, లేఖన పోటీలను అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచడం, సృజనాత్మక లేఖన నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. డైరెక్టర్లు ప్రసూన రశ్మిత, రాకేశ్, అనూకర్ రావు, ప్రాచి వియువిఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్

ప్రజాపక్షం /ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గూడెంలో ఆరు బ్లాక్ లలో మొత్తం 48 ఇండ్లు జీ ప్లస్ విధానంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. మొత్తం ఎన్ని కుటుంబాలు నివాసం ఉన్నాయి?సౌకర్యాలపై ఆరా తీశారు. డీఎంఎఫ్టీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంపీ ల్యాడ్స్ తో బోర్ వేయగా, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. సర్పంచ్ తాటిపెల్లి శంకర్,హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ లచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

మల్లారపు సంతోష్ రెడ్డి

ప్రజాపక్షం/ముస్తాబాద్: భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సొల్లా క్రాంతి ఆధ్వర్యంలో మండల కార్యాలయం లో కార్యవర్గ సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి హాజరై,మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సత్యం,మర్గల వేణు, మీస కర్ణాకర్,మల్లేశం, యాద గిరి,నర్సింలు, తిరుపతి, వినయ్,బూత్ కమిటీ అధ్యక్షులు మరియు బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు పట్ల హర్షం

ప్రజాపక్షం /ముస్తాబాద్: జిల్లా కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి రూ. 10.63 కోట్ల పనులకు అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మిడిదొడ్డి భాను కుమార్ తెలిపారు. ఇందులో భాగంగానే టీజీఎంఎల్ నిధులతో పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అనుకూలమైన అభ్యసన వాతావరణం ఏర్పాటు కానుంది. 2026-27 రాష్ట్ర బడ్జెట్ లో 30% రాష్ట్ర వాటా కింద రూ. 209.969 కోట్లకు కేటాయింపు విడుదలకు అనుమతించడంతో పాటు, మిగిలిన 70% అంటే రూ. 489.926 కోట్లను కూడా విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమని తెలిపారు.

# పకడ్బందీగా 'సర్' విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలన్నారు. నోటీసుల అందజేత, విచారణ, ఆధారాల నమోదు తదితర ప్రతి దశను నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిపై వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి కనీస విద్యా పరిజ్ఞానంతోపాటు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలు అందేలా బోధన కొనసాగించాలన్నారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయానికి సంబంధించిన రికార్డులు, ఫైళ్లు, ఇతర సామగ్రి తరలింపు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని అన్ని రికార్డులను మరో రెండు రోజుల్లోగా నూతన కార్యాలయానికి తరలించాలని ఆదేశించారు. నూతన కార్యాలయం నుంచి పూర్తి స్థాయి పరిపాలన కార్యకలాపాలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఏడీ సర్వేయర్ సోమేశ్వర్, తహసీల్దార్ సునీత, సర్వే , సంబంధిత అధికారులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

ప్రజా పక్షం/వేములవాడ టౌన్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ఈ సందర్భంగా వేములవాడలోని మహాలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో వేములవాడ సబ్‌డివిజన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండప నిర్వాహకులు, స్థానిక కౌన్సిలర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత ఏడాది నిమజ్జనం సందర్భంగా జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించారని, జిల్లాలో అక్కడక్కడ ఇబ్బందులకు గురి చేసిన వారిపై 8 కేసులు నమోదు చేయడం జరిగిందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు గణేష్ పోర్టల్–2026లో తమ మండపానికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మండపాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి , టీజీ–కాప్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. జియోట్యాగింగ్ ద్వారా సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుంటుందన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రూపొందించిన రూట్ మ్యాప్‌ను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. గణేష్ ఉత్సవాల్లో మండపాలు, శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని,అనుమతి లేకుండా డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 10 గంటల వరకు రెండు చిన్న స్పీకర్లకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వాస్తవాలు నిర్ధారించుకోకుండా వాటిని ఫార్వర్డ్ చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉండి, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని,విద్యుత్ షార్ట్ సర్క్యూట్,అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలి. అవసరమైన ప్రదేశాల్లో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఫైర్ బాల్స్,నీటి బకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషకర వాతావరణంలో నిర్వహించుకునేలా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే డయల్–112కు లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పుల్కమ్ రాజు, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో మొక్కల పంపిణీ

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణం లోని 2, 12, 25వ వార్డుల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.కౌన్సిలర్లు జక్కం లక్ష్మి , సుమయ తబస్సుం, నాయకులు జావిద్,ముఖీమ్, పూదరి సుధాకర్ గౌడ్, విష్ణువర్ధన్, జక్కం బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్,ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్, మున్సిపల్ అధికారులు,సిబ్బంది,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధుపై పోలీసులకు ఫిర్యాదు

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ వద్ద అనుచితంగా ప్రవర్తించి,అభ్యంతరకర పదజాలం ఉపయోగించారని ఆరోపిస్తూ మెట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ తెలిపారు. తాతా మధుపై ఐటీ యాక్ట్, బీఎన్ఎస్ తదితర వర్తించే చట్టాల కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## నిరసన ముసుగులో పోలీసులపై దౌర్జన్యం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** అసెంబ్లీ సమావేశానికి హాజరవుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ టీ షర్టు ధరించి స్లోగాన్స్ తో హాజరవ్వడంతో పోలీసులు అడ్డుకున్నారని, నిరసన ముసుగులో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులపై దౌర్జన్యం చేశారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల రాజన్న,సర్పంచులు తేలు నరేష్, కనుమూల వెంకటేష్,ఉప సర్పంచ్లు గడ్డం సోమారెడ్డి, సోమ నాగార్జున రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తాం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించి పాఠశాల అభ్యున్నతికి గ్రామపంచాయతీ పాలకవర్గం తోడ్పడునందిస్తుందని గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ అన్నారు. గ్రామ సర్పంచ్ కల రమేష్,ఉప సర్పంచ్ దండవేణి రాజేందర్,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను వ్యక్తిగతంగా దూషించడం సరికాదు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నుద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ వ్యక్తిగతంగా దూషించడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్క కమలాకర్ అన్నారు. బాధ్యత కలిగిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదన్ స్పీకర్‌పై అసభ్యకరంగా మాట్లాడడం దుర్మార్గమైన చర్యని,ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన నాయకులు సహనం కోల్పోయి మాట్లాడడం సరికాదని స్పీకర్ పై దుర్భాషలాడిన బిఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరతమన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నాయకుల ధర్నా



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణ శాసనసభ గౌరవాన్ని ,శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదవి ప్రతిష్టను కించపరిచే విధంగా బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత అవమానకర వ్యాఖ్యాలకు నిరసనగా మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ,రహదారిపై బైఠాయించి నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బి ఆర్ ఎస్ డౌన్ డౌన్,అనుచిత వ్యాఖ్యలపై రాజీనామా చేయాలి ,కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ ను ఉద్దేశించి ఏక వచనంతో తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు .తాత మధుసూదన్ తన వ్యాఖ్యాలను ఉపసంహరించుకుని బెషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .మధుసూదన్ ను మండలి నుండి వెంటనే బర్త్ రఫ్ చేయాలని బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ వారిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేశారు.అనంతరం ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,మార్కెట్ కమిటీ సభ్యులు,యూత్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమం



**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామంలొని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మంగళవారం ఉదయం నుండి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మ వేషాధారణలో అలరించారు. ఆలయ ఈవో వి. అనూష ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మసంస్థాపన కోసం ద్వాపర యుగంలో శ్రావణమాసం బహుళ పక్షం అష్టమితి నాడు, రోహిణి నక్షత్రంలో అర్ధరాత్రి వేళ శ్రీ మహావిష్ణువు ఎనిమిదో అవతారంగా శ్రీ కృష్ణుడు జన్మించాడు. అందుకే ఈ రోజును కృష్ణాష్టమి జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారని అన్నారు. అధర్మాన్ని నశింపజేసి ధర్మాన్ని రక్షించడానికి కృష్ణావతారం జరిగిందని అన్నారు. నేటి తరం యువకులకు రేపటి తరం చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలు, శ్రీకృష్ణ పరమాత్ముని లీలలు, శ్రీ కృష్ణ పరమాత్ముడు చిన్నతనం నుండి అనేక లీలలు చూపించారని ఆయన చూపిన ప్రతి లీలలు ఏదో ఒక పరమాత్మ దాగి ఉండి లోకానికి మేలు చేసిందని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో పయనిస్తూ గోమాతను పూజించాలని, మన సంస్కృతికి అద్దం పట్టే పండుగలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య, స్థానిక సర్పంచ్ కొలపాక రాధ రాజు, సర్పంచులు అరుణ శేఖర్, అశ్విని రమేష్, జ్యోతి శ్రీనివాస్, పుష్ప రాజ్, వార్డు సభ్యులు నాయకులు బి. రాజన్న, టి. రాజు, కిష్టయ్య, అర్చకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ప్రైవేట్ కళాశాలల బంద్

**ప్రజాపక్షం /కోరుట్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల పిలుపు మేరకు గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ బంద్‌కు పలు కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది మద్దతు తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాలల నిర్వహణ, సిబ్బంది జీతాలు,మౌలిక వసతుల నిర్వహణ తదితర ఖర్చులను భరించడం కష్టంగా మారిందని తెలిపారు.ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలలపై ఆర్థిక భారం పెరుగుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే అనేక సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో కళాశాలల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి,పెండింగ్ బకాయిల విడుదలకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎల్లమ్మ ఆలయానికి రూ.2.69 లక్షల ఆదాయం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం వివిధ బహిరంగ వేలాల ద్వారా రూ.2.69 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కొబ్బరికాయలు, పూజా సామగ్రి ద్వారా రూ.36 వేలు, దైబజార్ ద్వారా రూ.1.14 లక్షలు, ఐస్‌క్రీమ్ ద్వారా రూ.40 వేలు, తల్లి ఆరాధన ద్వారా రూ.79 వేలు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. సేవా టికెట్ల ద్వారా రూ.19,666, హుండీ లెక్కింపులో రూ.8,364 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## దహన సంస్కారాలకు సర్పంచ్ ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన బైరవేణి శ్రీనివాస్ (35) సంవత్సరాల యువకుడు ఆత్మహత్య చేసుకుని మరణించగా దహన సంస్కారాల కోసం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వంతుగా 5000 రూపాయల నగదును కుల పెద్ద మనుషులకు అర్థ జెసి అంత్యక్రియలో పాల్గొన్నారు.

## స్పీకర్‌ను దుర్భాషలాడిన తాత మధుపై చర్యలు తీసుకోవాలి

దూదిగాం గంగాధర్

**ప్రజా పక్షం/ఇబ్రహీంపట్నం :** స్పీకర్ ను దుర్భాసలాడిన తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధమైన పదవులకు గౌరవం ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు. కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అసభ్యకరమైన,అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్పీకర్‌పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకుని, శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా గంగాధ

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా గుడ్ల గంగాధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆరోగ్యశ్రీ ఉద్యోగులు స్థానిక కార్యాలయం లో సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని జిల్లా అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త అధ్యక్షులు గుడ్ల గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అధ్యక్షునిగా ఎన్నుకొన్న నాతోటి ఉద్యోగులందరికి రుణపడి ఉంటానన్నారు.ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు గంగాధర్ తెలిపారు.

## ఎంబిబిఎస్‌లో సీటు సాధించడం రేగుంటకు గర్వకారణం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రేగుంట గ్రామానికి చెందిన మోతే హన్సిక ఇటీవల జరిగిన ఎంబీబీఎస్ మొదటి కౌన్సిలింగ్లో సీటు సాధించడం రేగుంట గ్రామానికి ఎంతో గర్వకారణమని గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంబిబిఎస్ లో ర్యాంక్ సాధించిన హన్సికను, ఆమె తల్లిదండ్రులు శ్రీనివాస్ సంజన దంపతులను ఘనంగా శాలువాతో సన్మానించారు.సర్పంచ్ లహరి రాజేష్ కార్యదర్శి వినీత, మాజీ సర్పంచ్ రంగురామా గౌడ్, జిపిఓ రాములు,పాలకవర్గ సభ్యుడు రాజన్న నరేష్ రాజారెడ్డి బషీర్ , నాయకులు తిరుపతి రెడ్డి అంగన్వాడీ టీచర్లు,తదితరులు ఉన్నారు.

## మల్యాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కోఆర్డినేటర్ కేంద్రం ప్రారంభం

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్ కోఆర్డినేటర్ కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా (టాస్) తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్ రామడుగు రవీందర్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 15వ తేదీ లోగా ఆన్‌లైన్ అప్లికేషన్ చేసుకొని,సంబంధిత పత్రాలను పాఠశాల యందు అందజేయాలని వారు కోరారు. వివరాల కోసం 99480 30412 నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలి

**ప్రజా పక్షం/మల్యాల :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారంఫిర్యాదు చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజకంగా పాలన సాగిస్తుంటే, బీఆర్ఎస్ నాయకులు నిర్మాణాత్మక విమర్శలు చేయకుండా వ్యక్తిగత దాడికి దిగుతున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో 'హైడ్రా' కమిషనర్

**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామివారిని హైడ్రా కమిషనర్, ఐపీఎస్ అధికారి ఏవీ రంగనాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.మంగళవారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఈవో ఎస్. అంజనా రెడ్డి అధికారులతో కలిసి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలను శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ఉప ప్రధాన అర్చకులు రంజీవస్వామి,ఆలయ పర్యవేక్షకులు సునీల్ కుమార్,పరిశీలకులు అశోక్,పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విహెచ్‌పి ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** శ్రీ ఖాది హనుమాన్ మందిరంలో విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) 62వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ధర్మాన్ని ఆచరిస్తే ధర్మమే మనలను రక్షిస్తుందని,ప్రతి ఒక్కరూ ధర్మరక్షణకు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రుల్లో భక్తి పాటలు, భజనలు నిర్వహించాలని,అశ్లీల పాటలకు తావివ్వకూడదని సూచించారు. వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు పోహార్ తుకారాం,పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ,జిల్లా ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ మర్రి భాస్కర్,గోనే భూమయ్య, గుంటుక గంగాధర్, ముక్క నరేష్‌కుమార్, పాల్గొన్నారు.



## 38 మంది విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, రామగుండం బాయ్స్‌లో మంగళవారం విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .జిల్లా వైద్య విధాన శాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందం ఇటీవల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించింది. కంటి చూపు సమస్యలు ఉన్న 38 మంది విద్యార్థులను గుర్తించి, వారికి అవసరమైన కళ్లద్దాలను ఉచితంగా అందజేశారు.

## వినాయక మంటపాల ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక మండపాల నిర్మాణాలను, విద్యుత్ దీపాల అలంకరణలను గ్రామాలలోని యువకులు ఉత్సాహంగా పూర్తి చేశారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ముస్తాబైన మండపాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఈనెల 14వ తేదీ నుండి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా,ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు యువజన సంఘాలు,ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేశారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరిస్తాం

**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామంలోని ఉపాధి హామీ కూలీల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ హామీ ఇచ్చారు.పారుపల్లి గ్రామంలో విక్షిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (ఉపాధి హామీ) కింద జరుగుతున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల వద్దకు వెళ్లిన సర్పంచ్ కూలీలతో నేరుగా మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఉన్న పనిదినాలను 125 రోజులకు పెంచాలని,తద్వారా గ్రామంలోని యువతకు, నిరుపేదలకు మరింత ఉపాధి లభించేలా చూడాలని కూలీలు సర్పంచ్‌ను కోరారు.దీనిపై సర్పంచ్ సంపత్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్యామల బాపు గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ రాకేష్, నాయకులు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల దురుసు ప్రవర్తనకు నిరసనగా మహిళల ఆందోళన

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మమతా రెడ్డి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మాజీఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దురుసుగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల తరఫున ప్రశ్నించే ప్రజాప్రతినిధుల పట్ల గౌరవంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం,పోలీసులతో అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. మహిళలకు గౌరవం, భద్రత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మహిళా ప్రజాప్రతినిధులపైనే పోలీసుల బలప్రయోగానికి పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు.మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మమతా రెడ్డి మాట్లాడుతూ మహిళలకు పెద్దపీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలను అవమానించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దురుసు ప్రవర్తనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఒక్కటై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,మహిళా కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## 'సర్' విచారణను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/పాలకుర్తి :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో కొనసాగుతున్న 'సర్' కార్యక్రమం, భూముల రీసర్వే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంతోపాటు రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని గుడిపల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్, గ్రామ పంచాయతీ అవరణలో కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, నూతన పాలకుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. 'సర్' నోటీసుల జారీ, విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులపై విచారణను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఆధారాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అనంతరం పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన, విద్యార్థుల అభ్యసన స్థాయిపై వివరాలను తెలుసుకున్నారు. పాద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయానికి సంబంధించిన రికార్డులు, ఫైళ్లు, ఇతర సామగ్రి తరలింపు ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని అన్ని రికార్డులను మరో రెండు రోజుల్లోగా నూతన కార్యాలయానికి తరలించాలని ఆదేశించారు. నూతన కార్యాలయం నుంచి పూర్తిస్థాయి పరిపాలన కార్యకలాపాలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఎడీ సర్వేయర్ సోమేశ్వర్, తహసీల్దార్ సునీత, సర్వే సిబ్బంది, సంబంధిత అధికారులు ఉన్నారు.

## గోదావరిఖనిలో కాంగ్రెస్ భారీ నిరసన

### తాతా మధును బర్తరఫ్ చేయాలని డిమాండ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి బీఆర్ఎస్ నాయకుల తీరును తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీకి ముందు రోజు ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లాలని, దళిత నాయకులను టార్గెట్ చేయాలని వ్యూహం రచించారని, అందులో భాగంగానే తాతా మధు వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవికుమార్, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు,డివిజన్ అధ్యక్షులు,యూత్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

## 11న జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లా ఉపాధి కార్యాలయం ,టాస్క్ రీజినల్ సెంటర్, పెద్దపల్లి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 11వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న పాత ఎంపీడీవో కార్యాలయంలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సెప్టెంబర్ 11వ తేదీన ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ జాబ్ మేళాలో ఎల్ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్, ఐసీఐసీఐ బ్యాంక్, అపోలో ఫార్మసీ సంస్థలు పాల్గొని అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని పేర్కొన్నారు. ఎల్.ఎన్ ఎలక్ట్రానిక్స్ గ్రూప్‌లో అసెంబ్లీ ఆపరేటర్లు, ఐసీఐసీఐ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్లు, అపోలో ఫార్మసీలో ఫార్మసిస్టులు, ఫార్మసీ అసిస్టెంట్ల పోస్టులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీ.ఫార్మ్, ఎం.ఫార్మ్ ఇతర సంబంధిత విద్యార్హతలు కలిగిన 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరు కావచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉ ద్యోగాన్ని బట్టి నెలకు రూ.18,000 నుంచి రూ. 25,000 వరకు వేతనం లభిస్తుందని, ఉద్యోగ నియామక ప్రదేశాలు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉం టాయని పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు 11వ తేదీన ఉదయం 10 గంటలకు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్ రెండు కాపీలు, విద్యార్హతల ధ్రువపత్రా ల జిరాక్స్ ప్రతులు, అప్‌డేటెడ్ ఆధార్ జిరాక్స్‌తో హాజరై తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపా ధి అధికారి సూచించారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9182117078, 8985336947, 8121262441 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ మావోయిస్టు చంద్రన్న తల్లి లక్ష్మి మృతి

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు బందారపు చంద్రన్న తల్లి బందారపు లక్ష్మి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. చంద్రన్న తండ్రి గతంలోనే మరణించగా, చంద్రన్న భార్య కూడా గతంలో మృతి చెందారు. కాగాచంద్రన్న తల్లి లక్ష్మి మరణ వార్త తెలుసుకున్న పలు మండలాలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో మచ్చుపేట గ్రామానికి తరలివచ్చారు.ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చంద్రన్నతో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/రామగిరి :** రామగుండం3 ఏరియా లోని ఎస్.ఎం.ఎస్ ప్లాంట్ నందు ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం ఏరియా లోని వి.కె.ఉపరితల గని (ఓ.సి) కి ప్రాజెక్ట్ ఆఫీసర్ గా బదిలీపై వెళ్తున్న జి.శంకర్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,వివిధ విభాగాల అధిపతులు మంగళ వారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, బి.సుదర్శనం, కె.ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యుడిగా శనిగరపు చంద్ర శేఖర్ ఎన్నిక



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** కరీంనగర్ జిల్లాలో ఏఐటీయూసీ నాలుగవ రాష్ట్ర మహాసభల అనంతరం జరిగిన నాలుగో మహాసభల్లో రెండో సారి గోదావరిఖని కి చెందిన శనిగరపు చంద్ర శేఖర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన సందర్భంగా ఏఐటీయూసీ నగర సమితి నాయకులు అబ్దుల్ కరీం, రెడపాక లక్ష్మ ణ్, నాంసాని శంకర్, కలికోట సతీష్ కుమార్, షేక్ మసూద్ లు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నికైనందున శనిగరపు చంద్ర శేఖర్ మాట్లడుతూ తన ఎన్నికలకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4కోడ్లపై ఉద్యమిస్తానని,44చట్టాలని కొనసాగించే దాక పోరాటాలు చేస్తామని, కార్మిక చట్టాలు కార్మిక హక్కులు ఉద్యోగ భద్రత ఉపాధి హామీకై ఏఐటీయూసీ తో కలిసి ఉద్యమాలు చేపడతామని అన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**ప్రజాపక్షం/రామగిరి :** చందనపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విగ్రామ సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ క్లబ్ చైర్మన్ మొల్మురి శ్రీనివాస్ ను సంప్రదించి గ్రామంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరగా,వెంటనే లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్ తెలుపగా ఆమె రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చైర్మన్ చిదుర సురేష్‌తో చర్చించి శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో డా.శరణ్య యాదవ్,టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 28 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్‌లోని రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు గ్రామ పాలకవర్గం, గ్రామస్థులు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. శరణ్య యాదవ్‌తో పాటు క్లబ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా.శరణ్య యాదవ్ మాటాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మేకల మారుతి,ఐ విజన్ ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ మాజీ జెడ్పీటీసీ గంట రమణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

సముద్రాల రాజన్న



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సముద్రాల రాజన్న హితవు పలికారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే ఓర్వలేకనే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు షేక్ ఉస్మాన్, చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు చంద్రమౌళి, భుజంగరావు, సుధాకర్, నాయకులు రాచకొండ కృష్ణ, సిరిపురం సదాశివ్, రమేష్, శంకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, ఇలియాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా నివేదిక సమర్పణ



**ప్రజాపక్షం/మావల:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న ఏఐటీయుసి రాష్ట్ర 14వ మహాసభలో ఆదిలాబాద్ జిల్లా కార్మికుల పోరాటాలు, సమస్యలపై రూపొందించిన నివేదికను ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో అసంఘటిత రంగ కార్మికులు, కాంట్రాక్ట్ వర్కర్లు, రిమ్స్ కార్మికుల హక్కుల సాధన కోసం చేపట్టిన పోరాటాలు, భవిష్యత్ కార్యాచరణను సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్మికుల సంక్షేమం, వేతనాల పెంపుదల, ఉద్యోగ భద్రత కోసం జిల్లాలో యూనియన్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ముఖ్య నాయకులు, కార్మిక ప్రతినిధులు హాజరయ్యారు.

# చుంచు రాజ్ కిరణ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/మావల:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ చుంచు రాజ్ కిరణ్‌ను ఆదిలాబాద్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ నెల 10న మంచిర్యాలలో నిర్వహించనున్న 'ఉద్యమ సాధక్'ల ఆత్మీయ సమావేశం ఏర్పాట్లపై ఆయనతో సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనిల్ శ్రీరామ్, చింతల్‌వార్ సందీప్, జక్కుల కార్తీక్, ఉడుగు రవితేజ, సాయిరి వినయ్, భూపతి వివేక్, కన్నాజీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు స్వయం ఉపాధి కల్పనకు చర్యలు

కలెక్టర్ కె. హరిత



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** జిల్లాలోని అర్హులైన షెడ్యూల్ కులాల అభ్యర్థులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కె. హరిత తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి ఆమె జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ అభ్యర్థుల స్వయం ఉపాధి పథకం ద్వారా ఆర్థిక పురోగతి సాధించే అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన యూనిట్లను నిజమైన అర్హులకు పారదర్శకంగా అందేలా చూస్తామని స్పష్టం చేశారు. లబ్ధిదారుల ఆర్థిక స్వావలంబన సాధించడమే లక్ష్యంగా ఈ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్‌సి సహకార సంస్థ ఇడి సురేష్ కుమార్, ఎస్‌సి అభివృద్ధి అధికారి ఎం. అశోక్, ఎల్‌డిఎం జనార్ధన్, ఎంపిఐ మసూద్ అలీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత

ఎస్‌పి నితికా పంత్



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎస్‌పి నితికా పంత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాల్లోని నిమజ్జన కేంద్రాలు, ఊరేగింపు మార్గాలను మంగళవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జన ప్రాంతాల వద్ద బారికేడింగ్, లైటింగ్, క్రేన్ల భద్రతను పర్యవేక్షించాలని సూచించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘాతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ అమలు చేయాలన్నారు. అత్యవసర సేవల కోసం వైద్య, అగ్నిమాపక బృందాలు, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యమివ్వాలని, ప్రమాదకర నీటి ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వహీదుద్దీన్, టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, రూరల్ సీఐ నాగరాజు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోనప్పపై విమర్శలు చేస్తే సహించేది లేదు

బిఆర్ఎస్ నాయకుల హెచ్చరిక



**ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ :** బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని పెంచికల్‌పేట్ మండల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసీఆర్, కోనప్ప సహకారంతో ఎమ్మెల్సీ అయిన దండే విఠల్ విమర్శలు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమై రైతులను గోసపుచ్చుకుంటోందని మండిపడ్డారు. మండలంలో 10 వేల ఎకరాలను 22ఏ జాబితాలో చేర్చడంపై సమాధానం చెప్పాలని, మంజూరైన గురుకులాన్ని మండల కేంద్రంలోనే నిర్మించాలని డిమాండ్ చేశారు. కోనప్పపై విమర్శలు చేసే ముందు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో సర్పంచులు దుర్గం పోశన్న, పోర్తెటి వెంకటేష్, జజిమొగ్గ శ్రీనివాస్, మాజీ సర్పంచులు పాలే సుధాకర్, ఉపాసి సంజీవ్, నాయకులు సాజిద్, బాబు, మహేష్, బండి వెంకటచలం, చౌదరి బండన్న పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

ఎంపిడిఒ ఉజ్వల్ కుమార్



**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని మండల అభివృద్ధి అధికారి ఉజ్వల్ కుమార్ కొనియాడారు. కాగజ్‌నగర్ మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ పురస్కార మహోత్సవాన్ని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడిఒ ఉజ్వల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తిని పెంపొందించడంలో గురువుల సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్, జిల్లా విలీన విద్య కోఆర్డినేటర్ కొయ్యడ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కులను కాపాడాలి



**ప్రజాపక్షం / మందమర్రి :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను, ప్రజల రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని బిఆర్ఎస్ నాయకులు మేడిపల్లి, సంపత్, సూరిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ మార్కెట్ సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మార్కెట్ సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని నిలదీస్తున్న ప్రతిపక్షంపై పోలీసు చర్యలకు పాల్పడటం తీవ్ర అప్రజాస్వామికమని మండిపడ్డారు. పౌరుల నిరసన తెలిపే హక్కును, ప్రభుత్వాన్ని ప్రశ్నించే స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తిరుపతి రెడ్డి, ఉమారెడ్డి, పద్మజ, శారద, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట కుంటలతో భూగర్భ జలాల పెంపు



**ప్రజాపక్షం / మందమర్రి :** తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించవచ్చని మండల అధికారి రాజేశ్వర్ తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని పొన్నారం, సారంగపల్లి గ్రామ పంచాయతీల్లో మంగళవారం పంట కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. పొన్నారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణకు చర్యలు ముమ్మరం చేస్తున్నామని, వ్యవసాయానికి నీటి లభ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. నీటి వృథాను అరికట్టి ప్రతి చుక్కను ఒడిసిపట్టేలా ప్రజలు, రైతులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ డేవిడ్, ఈసి మధు, టిఎ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, జిల్లా గౌరవ అధ్యక్షుడు లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక హియరింగ్



**ప్రజాపక్షం / మందమర్రి :** ఓటర్ల జాబితాలో తప్పులు లేని పారదర్శక సమాచారాన్ని నమోదు చేయడమే ఎస్ఐఆర్ (ప్రత్యేక ముమ్మర సవరణ) కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు స్పష్టం చేశారు. మందమర్రి మండలం అదిలీపేట గ్రామ పంచాయతీలో మంగళవారం ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను పరిశీలించి జాబితాలో ఏవైనా మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించి నిబంధనల మేరకు పరిష్కరిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెండుగురి పున్నం, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, జిపి ఏఒ ఇమామ్, బిఎల్ఓ పవన్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత యూనిఫాంల పంపిణీ



**ప్రజాపక్షం / కాసిపేట :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సర్పంచ్ సీడం రాందాస్ ఆకాంక్షించారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ఉచిత పాఠశాల యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, బూట్లు సమకూరుస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ స్థాయిలో బడికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్, వార్డు సభ్యులు సంద్ర భీమయ్య, ఉపాధ్యాయులు అరుణ్, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# చెట్లు నరికిన వ్యక్తిపై కేసు నమోదు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** అక్రమంగా చెట్లను నరకడం, చెట్లకు నష్టం కలిగించడం లేదా వన్యప్రాణులకు హాని కలిగించే చర్యలకు పాల్పడితే, భూమి ఆక్రమణ చేసే వారిపై అడవి చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సిరికొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కె. నర్సింగరావు అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ డివిజన్ సిరికొండ రేంజ్ రావుట్ల సెక్షన్‌కు సంబంధించిన రామచంద్ర పల్లి బీట్ కంపార్టుమెంట్ శివారులో అక్రమంగా చెట్లను నరికినజంగులోడి తండాకు చెందిన భుక్యా రాములు పై కేసు నమోదు చేయడం జరిగింది. సిరికొండ ఫారెస్టు రేంజ్ అధికారి నర్సింగరావు ఆదేశాల మేరకు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ లచ్చయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎన్. పోచన్నలు నిర్వహించిన తనిఖీ అనంతరం భూక్యారాములుపై కేసు నమోదు చేయడం జరిగిందని, ప్రజలు అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని ప్రకటనలో కోరారు.

# ఉచిత క్యాన్సర్ హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించటంతో పాటు వ్యాధిని ముందస్తు దశలోనే గుర్తించాలనే లక్ష్యంతో భీమ్‌గల్, వేముగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా క్యాన్సర్ హెల్త్ క్యాంపుప విజయవంతమైంది. భీమ్‌గల్‌లో నిర్వహించిన శిబిరానికి మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసి మందులు అందజేశామన్నారు.క్యాంపు విజయవంతానికి సహకరించిన వైద్యబృందం, ఆరోగ్య సిబ్బంది, అధికారులు, సభ్యులు శిబిరానికి హాజరైన ప్రజలకు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో సంతోష్కుమార్, జ్ఞానసాగర్ రెడ్డి, సుధీర్‌బాబు, రాజన్న, జీవన్, ప్రసాద్ రావు, గోవర్ధన్, సాగర్, రమేష్, అఖిల, అరుణ్, వెంకటేష్, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**ప్రజాపక్షం/తానూర్ :** ఉపాధ్యాయ దినోత్సవం నాడు నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా,జిల్లా విద్యా శాఖాధికారి భోజన్న చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తానూర్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సత్య నారాయణ ను ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మండల కేంద్ర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అవార్డుకు ఎంపిక కావడం సంతోష దాయకమని, మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. మరింత కష్టపడి విద్యాబోధన చేసి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అందరం కలిసి పాఠశాల అభివృద్ధికి పాటు పడదామని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత పాలనపై బిఆర్ఎస్ పోరాటం ఆగదు

## రాంకిషన్ రెడ్డి, పడకంటి రమాదేవి హెచ్చరిక



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యాలను ఎండగట్టే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదని నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంకిషన్ రెడ్డి, ముధోల్ నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ పడకంటి రమాదేవి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని దివ్య గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనకు నిరసనగా గత వారం రోజులుగా నియోజకవర్గవ్యాప్తంగా చేపట్టిన ధర్నాలు, రైతు, మహిళా సదస్సులు, నిరసన కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తయ్యాయని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గంటల తరబడి విద్యుత్ కోతలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన తెలిపేందుకు వచ్చిన మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులతో దాష్టీకానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని మండిపడ్డారు. ఈ వారం రోజుల నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు,ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, జీవన్ రావు, శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,రాజేందర్, మైనార్టీ నాయకులు నయీమ్, అయ్యూబ్, ఇంతియాజ్ భాయ్ పాల్గొ న్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు చేపట్టిన బంద్‌లో భాగంగా నిర్మల్ పట్టణంలోని దీక్ష డిగ్రీ కళాశాలలో మంగళవారం బంద్ నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ సిహెచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సిహెచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్న వేలాది మంది విద్యార్థులు, కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం బకాయిలను విడుదల చేస్తామని హామీలు ఇస్తూ,ఆచరణలో మాత్రం జాప్యం చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బకాయిల విడుదలలో మరింత జాప్యం చేస్తే ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌కు ప్రైవేట్ కళాశాలల నుంచి మంచి స్పందన లభించిందని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మెంగ శ్రీధర్ అధ్యాపకులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# అక్కాపూర్ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్

## ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్న విద్యుత్ శాఖ



**ప్రజాపక్షం /నిర్మల్ :** ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇటీవల విద్యుత్ డిమాండ్ సుమారు 80 మెగావాట్లకు విపరీతంగా పెరిగిందని నిర్మల్ విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ముఖ్యంగా వ్యవసాయ విద్యుత్ లోడ్ అధికంగా ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో తీవ్ర లోవోల్టేజీ సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ లోవోల్టేజీ సమస్యను అధిగమించేందుకు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ట్యాప్ పొజిషన్‌ను పెంచే క్రమంలో, నిర్మల్‌లోని 132/33 కేవీ సబ్‌స్టేషన్ (అక్కాపూర్) వద్ద ఉన్న సుమారు రూ. 4 కోట్ల విలువైన 50,000 కెవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ సెప్టెంబర్ 7న ఫెయిల్ అయినట్లు వెల్లడించారు.ప్రస్తుతం అదే సబ్‌స్టేషన్‌లో అందుబాటులో ఉన్న మరో 50,000 కెవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నప్పటికీ, ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై తీవ్ర లోడ్ పడుతోందన్నారు. పంటలు ఎండిపోకుండా చూసేందుకు లభ్యతలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యాన్ని సర్దుబాటు చేస్తూ, రాత్రి వేళల్లో కూడా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసేలా ప్రత్యేక షెడ్యూల్ రూపొందించామని, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ నుండి మరో 50,000 కెవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ బయలుదేరిందని, అది మంగళవారం నిర్మల్‌కు చేరుకునే అవకాశం ఉందని అధికారులు వివరించారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం, పరీక్షలు నిర్వహించి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి సుమారు వారం రోజుల సమయం పడుతుందన్నారు.ఈ అత్యవసర పరిస్థితిని అర్థం చేసుకుని జిల్లా ప్రజలు,రైతులు విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఆర్ఎస్పి భూముల్లో యథేచ్ఛగా చెట్ల నరికివేత



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండలం బన్సపెల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పీ బ్యాక్‌వాటర్ పరిధిలో ప్రభుత్వ భూముల్లో చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.పదేళ్ల మొక్కలు భారీ వృక్షాలుగా ఎదగగా, వాటిని పెద్ద ఎత్తున తొలగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.గ్రామ అభివృద్ధి పనులు,పశుగ్రాసం కోసం చెట్లను తొలగిస్తున్నామని విడిసి సభ్యులు చెబుతున్నప్పటికీ, సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా అన్నది స్పష్టంగా తెలియడం లేదు. ప్రభుత్వ భూముల్లో చెట్ల నరికివేత జరుగుతున్నా అటవీ, రెవెన్యూ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నరికిన చెట్లను ఎక్కడికి తరలిస్తున్నారు, వాటి వినియోగం ఏమిటన్న అంశాలపై అధికారులు విచారణ చేపట్టాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అనుమతులు లేకుండా చెట్లు నరికినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ప్రయాణికుల అవస్థలు




**ప్రజాపక్షం/పెంబి :** మండల కేంద్రానికి నిత్యం అనేకమంది ప్రయాణికులు ఇతర ప్రజానీకం తమ నిత్యావసరాల కోసం తో పాటు ఇతర దూర ప్రాంతాలకు వెళ్లడానికి మండల కేంద్రం మీదుగా వెళ్ళవలసి ఉంటుంది మరియు అలాగే ప్రతి వారం వారం జరిగే వారసంత కోసం కూడా మరు మూలా గ్రామీణ ప్రజలు వస్తూ ఉంటారు కాబట్టి వారు అందరూ బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది కాబట్టి దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్లు నిర్మించాలని మండలవాసులు కోరుతున్నారు

# హెచ్‌పివి వ్యాక్సిన్ తప్పక తీసుకోవాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** హెచ్‌పివి వ్యాక్సిన్‌ను 614 ఏళ్ల బాలబాలికలు తప్పక తీసుకోవాలని అల్లు అర్జున్ ఫ్యాన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల సురేష్ కోరారు. మంగళవారం అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపులో భాగంగా అంజి యాదవ్ ఆదేశాల మేరకు హెచ్‌పివి వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమం, ఉపాధ్యక్షులు యెండల సురేష్ ఆధ్వర్యంలో జనసేన జిల్లా నాయకులు గుండా సంతోష్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మగుట్ట 20 వ డివిజన్ ముఖ్యఅతిథిగా కార్పోరేటర్, బీజీపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ హెచ్‌పివి వ్యాక్సిన్‌లో పాల్గొని ప్రాధాన్యతపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పలత, ప్రకాష్ పాల్గొన్నారు.

# అశోక్‌సాగర్‌లో తల్లీకుమారుడి మృతదేహాలు

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ నగర శివారు ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్‌సాగర్ చెరువులో తల్లి, కుమారుడి మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. ఇట్టి మృతదేహాలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టు మార్టంకై తరలించారు. తల్లి, కుమారుడి మృతికి కారణాలను పరిశీలిస్తూ ప్రమాదవశాత్తు నీటిలోపడి ప్రాణాలు కోల్పోయారా లేదా ఆత్మహత్య అన్నదానిపై ఎడపల్లి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఘటనకు దారితీసిన కారణాలపై ఆరా తీస్తున్నామని పోలీసు వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల ఆశలు నెరవేరుతాయి

## సర్పంచ్ సుచరిత దిగంబర్



**ప్రజాపక్షం/ముధోల్ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల ఆశలు నెరవేరుతున్నాయని మండలంలోని విట్టోలి గ్రామ సర్పంచ్ రావుల సుచరిత దిగంబర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రేషన్ పంపిణీ కొరకు మంగళవారం గ్రామంలోని లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చేతుల మీదుగా ప్రతి లబ్ధిదారునికి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు.స్మార్ట్ కార్డులతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల వివరాలను సులభంగా పొందవచ్చన్నారు.. నిరంతరం గా రేషన్ కార్డుల ప్రక్రియ కొనసాగ తుందని మీ సేవలో దరఖాస్తులను చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ శివరాజ్,పంచాయితీ కార్యదర్శి రాజు, రేషన్ డీలర్ మల్లేష్,భూమన్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి



ప్రజాపక్షం/నేరడిగొండ: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మరణాన్ని బహిరంగంగా కోరుతూ, ఆయనకు హాని కలిగించేలా వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే కే.శంకరయ్యపై కేసు నమోదు చేయాలని బిఆర్ఎస్ నేరడిగొండ మండల అధ్యక్షుడు శివారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నేరడిగొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి వినతిపత్రం అందజేసి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నత్తనడకన బ్రిడ్జి పనులు

## మహేందర్ జాదవ్ ఆగ్రహం

ప్రజాపక్షం/నేరడిగొండ: కుప్టీ కడెం వాగు పాత బ్రిడ్జి మరమ్మతు పనులను నత్తనడకన సాగిస్తూ అధికారులే వాహనదారుల ప్రాణాలతో ఆడుకుంటున్నారని జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మండి పడ్డారు. ప్రమాదాలు జరుగుతున్నా ఎన్‌హెచ్ఏఐ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. పాత బ్రిడ్జికి తాత్కాలిక పూతలు ఆపి, శాశ్వత నూతన బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని డిమాండ్ చేశారు.

# గంట్యాలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

ప్రజాపక్షం/నిజామాబాద్ : డాక్టర్ గంట్యాలకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారమందుకున్నట్లు తెలిపారు. మంగళవారం లయన్స్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠ్య పుస్తక రచయితగా, కవిగా, రచయితగా, జిల్లా రిసోర్స్‌పర్సన్‌గా, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై కృషి చేస్తున్నందుకు గాను విశేషమైన భాష సాహిత్య సేవలను అందించినందుకు గాను ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని తనకు అందించినట్లు ప్రసాద్ తెలిపారు. మల్లారం పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ గంట్యాల ప్రసాద్‌కు లయన్స్ ఇంటర్నేషనల్ పురస్కారాన్ని అందించటం తమకెంతో ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు రామోహన్ ఆనందాన్ని వ్యక్తపర్చారు. సీనియర్ ఉపాధ్యాయులు భూమాగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, రాజేందర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# బంతి సాగుతో అధిక లాభాలు

## హెచ్ఒ మౌనిక

ప్రజాపక్షం /పెంబి : రైతులు బంతి సాగుతో అధిక లాభాలు పొందవచ్చని హెచ్ ఓ మౌనిక అన్నారు.మంగళవారం మండల కేంద్రం లో పెండల సత్యవ్వ సాగు చేస్తున్న బంతి తోటను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు బంతి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెగుళ్ల నివారణ,పంట సంరక్షణ పద్ధతులపై రైతుకు అవగాహన కల్పించారు. పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు పూల సాగుపై దృష్టి సాధించి అధిక దిగుబడులు,ఆదాయం పొందాలని సూచించారు.

# గ్రంథాలయ ఎదుట బెల్ట్‌షాప్.. చైర్మన్ ఆగ్రహం



ప్రజాపక్షం/ఎడపల్లిః ఎడపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం ఎదురుగా అక్రమంగా నడుస్తున్న బెల్ట్‌షాప్‌పై జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి, కార్యదర్శి శ్రీలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు వచ్చిన అధికారులకు, గ్రంథాలయ ఆవరణలోనే కొందరు బహిరంగంగా మద్యం సేవించే దృశ్యాలు కంటపడ్డాయి. గతంలో పలుమార్లు హెచ్చరించినప్పటికీ నిర్వాహకుల తీరులో మార్పు రాకపోవడంపై వారు మండిపడ్డారు. విద్యార్థులు, పాఠకులు నిత్యం వచ్చిపోయే విజ్ఞాన కేంద్రాల వద్ద ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగడం, ఆకతాయిల సంచారంతో అపరిశుభ్రత నెలకొనడం సరికాదని వారు పేర్కొన్నారు. గ్రంథాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, దేవాలయాల పరిసరాల్లో ఉన్న బెల్ట్ షాప్‌లను తొలగించేందుకు గ్రామస్తులు కూడా చొరవ చూపాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ బెల్ట్ షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మహిళా నేతల ధర్నా

ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ప్రజాస్వామ్యానికి నిలయమైన అసెంబ్లీ ఆవరణలో మహిళా ప్రజాప్రతినిధులపై దాడికి బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు రక్షణ ఏది అని నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మహిళా నేత మాజీ మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. మంగళవారం స్థానిక ధర్నా చౌక్‌లో నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల ఆధ్వర్యంలో అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలపై జరిగిన దాడిని నిరసిస్తూ బిఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు రక్షణ లేదన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడికి బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు



తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, మాజీ కార్పొరేటర్లు విశాలిని రెడ్డి, సిర్ప సువర్ణ మంజుల యాదవ్, చింతకాయల అలేఖ్య, గంగ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల హరీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కెసిఆర్, ఎమ్మెల్సీ తాతా మధుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. స్పీకర్ పదవికి రాజ్యాంగబద్ధమైన గౌరవం ఉందని, అలాంటి మహోన్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై అనుచితంగా మాట్లాడటం రాజ్యాంగాన్ని, సభను తీవ్రంగా అవమానించడమేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.ఈ ఘటనపై కెసిఆర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సమరసింహారెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జునేద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడ్వకేట్ మల్లారెడ్డి,ఎస్సీ సెల్ నాయకుడు కొంతం గణేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నిఖిల్, అసెంబ్లీ యువజన ప్రెసిడెంట్ హర్షద్ అలీ,యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సాయి ప్రతాప్,ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ ఎర్ర రాహుల్,కల్వ ఆలయ చైర్మన్ మహేందర్,సాయిబాబా ఆలయ డైరెక్టర్ ఆకుల నరసయ్య,బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు దశరథ రాజేశ్వర్,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విభాగాలు,కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవు

## డిఎస్పి ఎల్. జీవన్ రెడ్డి




ప్రజాపక్షం/బోథ్ : బోథ్ మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా టెస్టింగ్ పేరుతో అధిక శబ్దం వచ్చేలా డీజే ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించిన డీజే యజమాని ఇర్షాద్ అలీపై బోథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, డీజేతో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు.బోథ్ మండల కేంద్రంలో అధిక శబ్దంతో డీజే వినియోగిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారని తెలిపారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా, నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజేలు,సౌండ్ సిస్టమ్స్ వినియోగించడం వల్ల శబ్ద కాలుష్యంతో పాటు ప్రజా ప్రశాంతతకు భంగం కలుగుతుందని పేర్కొన్నారు. వృద్ధులకు పిల్లలకు గర్భిణీలకు ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.సుప్రీంకోర్టు ఉత్తర్వులు శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని,టెస్టింగ్ పేరుతో నైనా అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి హెచ్చరించారు.డీజే యజమానులు,నిర్వాహకులు నిబంధనలకు లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్స్ వినియోగించాలని,ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ డి. గురుస్వామి, ఎస్ఐ వి. పురుషోత్తం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తాత మధును సస్పెండ్ చేయాలి



ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గౌరవస్పీకర్‌ని వారి కుటుంబాన్ని అవమానించేలా చేసిన వ్యాఖ్యలు తెలంగాణ శాసనసభ గౌరవానికి మచ్చ తెచ్చేలా ఎమ్మెల్సీ తాత మధు, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలని, మధుపై కఠిన చర్యలు తీసుకుని అనర్హత వేటు వేయాలని మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ అన్నారు. కార్యక్రమంలో రాములు, గోపి, మహిపాల్, నవీద్, శ్రీనివాస్, మనోజ్, అనిల్, రవి, నాగభూషణం, వినోద్, అంజద్, రాజు, గంగారెడ్డి, రమేష్, నవీన్, గంగాధర్, రాజేష్, గురవయ్య, ప్రవీన్, కిషన్, అనంతరావు, ప్రదీప్, గంగాధర్, జమాల్, వినోద్, రాములు, నరేష్, రవి, గణేష్, సాయన్న , శ్యామ్, లింగన్న పాల్గొన్నారు.

# తాత మధు దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన



ప్రజాపక్షం/బాల్కొండ : శాసనసభ ఆవరణలో ఎమ్మెల్సీ తాతా మధు దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి అసభ్యకరమైన , అభ్యంతరకరమైన పదజాలం ఉపయోగించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపి, మధు దిష్టిబొమ్మతో పాటు ఈ ఘటనకు బాధ్యత వహించాల్సిన మాజీ సిఎం, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీన్, సర్పంచ్‌లు, నాయకుల పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

ప్రజాపక్షం/బాల్కొండ : భూమి పట్టా కలిగిన ప్రతిఒక్క రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి తప్పనిసరిగా కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి లావణ్య సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ అగ్రిమిషన్ పథకంలో భాగంగా వ్యవసాయ రంగాన్ని డిజిటలీకరణ చేయటంలో భాగంగా ప్రతిఒక్క రైతుకు ఆధార్, పట్టా వివరాలను అనుసంధానించటంతో రైతులకు రైతు గుర్తింపు కార్డుల మంజూరి ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లుగా తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వాలు అమలు చేసే వివిధ రైతు సంక్షేమ పథకాలకు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కీలంగా మారనుందని తెలిపారు. ప్రతిఒక్క రైతు కూడా విధిగా తమ పట్టా పాస్‌బుక్ ఆధార్ కార్డులతో సమీప మీ సేవ కేంద్రాలలో కానీ, సంబంధిత వ్యవసాయాధికారులను సంప్రదించి కానీ తప్పనిసరిగా రైతు గుర్తింపు కార్డులు చేయించుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్సీ తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనసభ అనేది దేవాలయంతో సమానమైన పవిత్రమైన ప్రదేశమన్నారు. అటువంటి ప్రదేశంలో అనుచితమైన, అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగిస్తూ దళిత వర్గానికి చెందిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అవమానకర వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. స్పీకర్‌ను దూషించిన ఘటనపై తాత మధును శాసనమండలి నుండి తక్షణమే డిస్మిస్ చేయాలని, అలాగే ఘటనపై చట్టపరంపై విచారణ జరిపి, వర్తించే నిబంధనలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కమ్మర్‌పల్లి పిఎస్‌లో తాత మధుపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో చవితి ఉత్సవాలు

సిఐ అశోక్

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్ర ద్ధలతో నిర్వహించుకోవాలని శ్రీరాంపూర్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అశోక్ సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మండపాల ఏర్పాటుకు చట్టపరమైన అనుమతులు తప్పనిసరిగా తీసు కోవాలని స్పష్టం చేశారు. మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వి ద్యు త్, అగ్నిప్రమాదాలు జరగకుండా ముం దస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. రాత్రి పది గంటల తర్వాత మైకులు, డీజేలతో శబ్ద కాలు ష్యం చేయరాదని హెచ్చరించారు. ఊరేగింపు వాహనాల భద్రతను ముందుగానే తనిఖీ చేసు కోవాలని, నిమజ్జనం వేళ చిన్నారులు, భక్తుల రక్షణకు ప్రాధాన్యమిచ్చి ఉత్సవాలు ప్రశాం తంగా ముగిసేలా పోలీసులకు సహకరించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మేకల సంతోష్, పోలీసు సిబ్బంది, స్థాని కులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మధుని బర్తరఫ్ చేయాలి

గజ్జెల రాజు

ప్రజాపక్షం /ముస్తాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్, గడ్డం ప్రసాద్‌పై అసెంబ్లీ వెలుపల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి, నిరసన తెలిపారు. గజ్జెల రాజు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన అత్యు న్నత పదవిలో ఉన్న అసెంబ్లీ స్పీకర్‌ని ఉద్దేశిం చి బిఆర్ఎస్ నేతలు ఉపయోగించిన అసభ్య కర భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. అణగారిన వర్గాల నాయకులు ఉన్నత పదవుల్లో కొనసాగడాన్ని ఓర్వలేక బిఆర్ ఎస్ నాయకులు తమ అహంకారాన్ని, దళిత వ్యతి రేకతను బయటపెట్టుకుంటున్నారు. ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌పై, వారి కుటుం బంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధుని బిఆర్ఎస్ పార్టీ తక్షణమే బేషరతుగా బర్తరఫ్ చేయాలి. తెలంగాణ సమాజానికి, దళిత జాతి కి బిఆర్ఎస్ అధిష్ఠానం బహిరంగ క్షమాప ణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాత మధును సస్పెండ్ చేయాలి

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నైతం శీతల్

ప్రజాపక్షం / కౌటాల :దళిత సామాజిక వర్గా నికి చెందిన శాసనసభ స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి నైతం శీతల్ పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ పద విలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లా డటం ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధ మని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను అన్ని రాజకీయ పక్షాలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. సామా జిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్ష ణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# సమీకృత గురుకులానికి 25 ఎకరాలు కేటాయించాలి

ఎటిఎస్‌యు రాష్ట్ర కన్వీనర్ సంపుటం సాయికిరణ్



ప్రజాపక్షం / పెంచికల్‌పేట్ : పెంచికల్‌పేట్ మండల కేంద్రానికి మంజూరైన సమీకృత గురుకుల పాఠశాల నిర్మా ణానికి తక్షణమే 25 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిం చాలని ఆదివాసీ గిరిజన విద్యార్థి సంఘం (ఎటిఎస్‌యు) రాష్ట్ర కన్వీనర్ సంపుటం సాయికిరణ్ డిమాండ్ చేశారు. సమీకృత గురుకుల పాఠశాల సాధన సమితి కన్వీనర్ ఎల గందుల తిరుపతి ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఎల్కపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 61 లో గల ప్రభుత్వ భూమి నుంచి 25 ఎకరాలను కేటాయించాలని, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే పూర్తి చేసి మ్యాప్ సిద్ధం చేయా లని కోరారు. సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ పాఠశాల అందుబాటులోకి వస్తే పెంచికల్‌పేట్‌తో పాటు పరిసర మండలాల నిరుపేద విద్యార్థులకు నాణ్య మైన విద్య అందుతుందని పేర్కొన్నారు. భూమి కేటాయిం పులో జాప్యం కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుల్లం సామాజి, మాజీ సర్పంచ్ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌమార ఆరోగ్య చైతన్యం అవసరం

డిఎంహెచ్‌ఒ డాక్టర్ నరేందర్ రాథోడ్



ప్రజాపక్షం / మంచిర్యాల : కౌమార దశలోని 10 నుంచి 19 ఏళ్ల బాలబాలికలకు ఆరోగ్యం, శారీరక మార్పులపై సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పేర్కొన్నారు. జిల్లా కార్యాలయంలో రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ్య కార్యక్రమ పోస్టర్లు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పీహెచ్‌సీలు, పాఠశాలల ద్వారా పిల్ల లకు పౌష్టికాహారం, రక్తహీనత నివారణ, మానసిక ఒత్తిడి నియంత్రణ, మంచి చెడు స్పర్శల గుర్తింపుపై గోప్యతతో కూడిన కౌన్సెలింగ్ అందించాలని సూచించారు. మాదకద్ర వ్యాల వ్యసనాలకు దూరంగా ఉండేలా చైతన్యం తేవాల న్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలుతో పాటు లక్ష రూపాయల జరిమానా తప్ప దని హెచ్చరిస్తూ 1098 టోల్ ఫ్రీ నెంబర్‌పై ప్రచారం కల్పిం చాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహె చ్ఒ డాక్టర్ సుధాకర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అనిల్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహె చ్ఒలు కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్టా సత్తయ్య, శ్రీనివాస్, ఆర్ఎస్ పద్మ, సుమన్, లక్ష్మణస్వామి పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో కేబినెట్ ఎన్నికల ఫలితాలు



ప్రజాపక్షం / మంచిర్యాల : పాఠశాల స్థాయిలోనే ప్రజా స్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అభినందనీయమని మంచిర్యాల పట్టణ ఎస్ఐ మధుసూదన్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణంలోని గోదావరి రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశా లలో మంగళవారం బ్లాక్ కేబినెట్ ఎన్నికల ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఈశ్వర్ చరణ్ మాట్లాడుతూ నాలుగు హౌజ్‌లతో పాటు హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్స్, స్పో ర్ట్స్ కెప్టెన్, సిసిఎ కెప్టెన్ తదితర స్థానాలకు నిర్వహించిన పోలింగ్ ఫలితాలను వెల్లడించామన్నారు. హెడ్ బాయ్ గా ఆర్.నిశాంత్, హెడ్ గర్ల్స్‌గా నిఖితశ్రీ, డిప్యూటీ హెడ్ బాయ్ గా గణేశ్, డిప్యూటీ హెడ్ గర్ల్స్ గా బ్లెస్సీ విజయం సాధించా రు. స్పోర్ట్స్ కెప్టెన్ గా ఎమ్.ఆశ్రిత, సిసిఎ కెప్టెన్ గా వి.నివిత, కింగ్స్ కెప్టెన్ గా పైదివ్య, డిప్యూటీ కింగ్స్ కెప్టెన్ గా కె.స్నేహిత, బి.రోహిణి, డిప్యూటీ రాయల్స్ కెప్టెన్ గా ఎమ్.కార్తికేయ, ఫారోజ్ కెప్టెన్ గా ఎమ్.సహస్ర, డిప్యూటీ ఫారోజ్ కెప్టెన్ గా సూర్యతన్వి, సీజర్స్ కెప్టెన్ గా ఎ. సహస్ర గౌడ్, డిప్యూటీ సీజర్స్ కెప్టెన్ గా డి.నిత్యశ్రీ మెజారిటీతో గెలుపొందారు. ముఖ్య అతిథిగా హాజరైన షీటీం ఎస్ఐ హైమ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచిస్తూ, బాలికల భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎమ్ అర వింద్ రెడ్డి, జోనల్ పిఇటి రాజేందర్, డీన్ సిమ్యోన్, ఎఒ విలాస్, ఇన్‌ఛార్జులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గని ప్రమాద బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలి

ఎఐటియుసి నాయకులు సీతారామయ్య, కొరిమి రాజకుమార్

ప్రజాపక్షం / కాసిపేట : సింగరేణి మందమర్రి ఏరియా కాసిపేట 2వ గని ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని ఏఐటియుసి నాయకులు కోరారు. కాసిపేట 2వ గనిలో సోమవారం రెండో షిఫ్ట్‌లో జరిగిన ప్రమాదంలో నలుగురు కార్మికులు గాయపడటం పై సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మిస్ ఫైర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన కోల్ కట్టర్ గోగుల రమే ష్‌ను మంగళవారం కరీంనగర్‌లోని సన్‌షైన్ ఆసుపత్రిలో యూనియన్ అధ్యక్షులు సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ పరామర్శించారు. వైద్యులతో మాట్లా డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని కోరడంతో పాటు వైద్య సేవల నిమిత్తం ఎలాంటి సహాయం కావాలన్నా తెలియజే యాలని సూచించారు. బాధితుడి భార్యకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి వెంక టస్వామి, సెంట్రల్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, ఇప్పకాయల లింగయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు, రత్నం ఐలయ్య పాల్గొన్నారు.

# హిందూ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం



ప్రజా పక్షం/భైంసా : భైంసాలోని స్థానిక పద్మావతి కాల నీలో హిందూ ఉత్సవ సమితి కార్యాలయాన్ని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ సంఘ చాలక్ సాదుల కృష్ణ దాస్, ఆర్ఎస్ఎస్ కుటుంబ ప్రభోదక్ సరికొండ దామోదర్ వి.హెచ్.పీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ . ఇతరులతో కలిసి మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి,ఐబ్రు మహారాజ్.హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు సరి కొండ శ్రీనివాస్. ప్రధాన కార్యదర్శి ఏనుపోతుల మల్లేష్ కార్యాల యాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు తక్షణమే క్షమాపణ చెప్పాలి

ఎన్ఎస్‌యుఐ నాయకుడు ప్రతీక్ వాగ్మారే డిమాండ్

ప్రజాపక్షం/ముధోల్ : తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అసభ్య పదజాలంతో అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీరును ఎన్ఎస్‌యుఐ నిర్మల్ జిల్లా నాయకుడు, యువ దళిత నాయకుడు ప్రతీక్ వాగ్మారే తీవ్రంగా ఖండిం చారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను అవ మానించడం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాదని, రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే నని ప్రతీక్ వాగ్మారే అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌పై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకర మని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలకు, అసభ్య పదజాలానికి ఎలాంటి స్థానం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. దళితుల గౌరవం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడే బిఆర్ ఎస్ లాంటి పార్టీలు తమ నాయకుల ప్రవర్తనకు కూడా బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ ఘటనపై బిఆర్ఎస్ అధి నేత కెసిఆర్,ఆ పార్టీ నాయకత్వం వెంటనే స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.ఎమ్మెల్సీ తాతా మధు తన వ్యాఖ్య లను వెంటనే వెనక్కి తీసుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి బహి రంగ క్షమాపణ చెప్పాలని ప్రతీక్ వాగ్మారే డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తీరుపై ఆగ్రహం



ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ : అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల తీరుపై మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యేల ప్రవర్తన తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కోర్టు చౌరస్తాలోని అంబే ద్కర్ విగ్రహంకు కాంగ్రెస్ నేతలతో కలిసి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశాలకు ఒకరోజు ముందు కేసీఆర్ ఫాంహౌజ్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన కేసీఆర్ అసెంబ్లీ ముందు గుండాయిజం చేయమని స్పీకర్‌పై కుసంస్కారంగా మాట్లాడాలని ట్రైనింగ్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరను చూసి ఓర్వ లేని బిఆర్ఎస్ నేతలు అడ్డమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శిం చారు. వెంటనే తాతా మధు సభ్యత్వాన్ని రద్దు చేయడంతోపాటు కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పర్వతం మల్లేశం, గుండాటి శ్రీని వాస్ రెడ్డి, జీడి రమేష్, దండి రవీందర్, కుర్ర పోచయ్య, యనమల మంజుల, ముల్కల కవిత, అస్తపురం తిరుమల, ఎండి చాంద్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర ఆదర్శ పాఠశాలలో అన్న అక్క మెంటార్‌షిప్

ప్రజాపక్షం / గంగాధర : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిం చిన అన్న అక్క మెంటార్‌షిప్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ కళాశాలకు చెందిన బికాం, బిబిఎ ఐదవ సెమి స్టర్ విద్యార్థులు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం న్యాలకొండ పల్లిలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు చేపట్టిన ఏఐ, డిజిటల్ లెర్నింగ్ పై శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ, అన్న అక్క మెంటార్‌షిప్ నోడల్ అధికారి మధు రాజేశ్ లు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాఠశాల విద్యార్థు లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్ అండ్ అప్లికేషన్స్, కోడింగ్ పైతాన్ లాంగ్వేజ్, డిజిటల్ లర్నింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ ఆర్డినో బోర్డ్ ప్రసంగం వంటి పలు అంశాలపై 15 రోజులలో 30 గంటల పాటు బోధన చేసి విద్యార్థులచే సాధన చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగ నోడల్ అధికారి డా.ఎం.మల్లా రెడ్డి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎ.పద్మ, వైస్ ప్రిన్సిపల్ పి.నితిన్, టి.రాజయ్య, ఉన్నత విద్య వికాస చైర్మన్ డా.కడారు సురేందర్ రెడ్డి, మధు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.